మేడే స్ఫూర్తితో ఉద్యమించాలి

బీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్

సదాశివపేట, మే 1: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తున్నదని, కార్మికులందరూ మేడే స్ఫూర్తితో ఉద్యమించాలని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు. బుధవారం మేడే సందర్భంగా స్థానిక పౌర సరఫరాల గోదాం వద్ద హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎస్‌కే బాబుమియాతో కలిసి ఎమ్మెల్యే బీఆర్‌టీయూ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గాలు పోరాడి సాధించుకున్న 8 గంటల పని దినాల చట్టాన్ని మోదీ సర్కార్ కంపెనీ యజమానులకు అనుకూలంగా మార్చివేసిందని, 44 కార్మిక చట్టాలను సమూలంగా తీసేసి పెత్తందారులకు కొమ్ము కాస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కల్లో ఇచ్చిన హామీలను అమలుచేయని పక్షంలో రైతులు, కార్మికుల పక్షాన పోరాటం చేస్తామన్నారు. అనంతరం సివిల్ సప్లై హమాలీ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాబుమియా మాట్లాడుతూ మతతత్వ పాలన సాగిస్తున్న బీజేపీని గద్దెదించి కార్మిక చట్టాలను కాపాడుకోవాలన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగసంస్థలను ప్రవేటీకరించి జాతి సంపదను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, నాయకులు ఎస్‌కే ఖుర్షీద్, ప్రబు, వహీద్, ఔసద్ పాషా, యేసు, రత్నం, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



సికింద్లాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు

హత్నూర, మే 1: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమని రాష్ట్ర లేబర్ వెల్ఫేర్‌బోర్డు మాజీ చైర్మన్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. బుధవారం హత్నూర మండలం సికింద్లాపూర్, లక్మాతండా, నాగుల్‌దేవుల పల్లి, బ్రాహ్మనగూడ, నవాబుపేట గ్రామాల్లో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ప్రగతిపథాన దూసుకుపోయిందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలను మోసం చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మాటలు నమ్మొద్దని, కారుగుర్తుకు ఓటేసి ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్సింహులు, నాయకులు దామోదర్‌రెడ్డి, రవికుమార్, నర్సింహారెడ్డి, శ్రీకాంత్, కిషోర్, మాణిక్యరెడ్డి, యాదగిరి, వెంకటేశం, కిషన్‌గౌడ్, రాములు, పోచయ్య, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రొటెం మాజీ చైర్మన్ జన్మదిన వేడుకలు

ప్రొటెం మాజీ చైర్మన్ భూపాల్‌రెడ్డి దంపతులతో కేక్ కట్ చేయిస్తున్న బీఆర్ఎస్ నేతలు

రామచంద్రాపురం, మే 1: ప్రొటెం మాజీ చైర్మన్ వెన్నవరం భూపాల్‌రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా జరిపారు. భారతీనగర్, ఆర్సీపురం డివిజన్‌లు, తెల్లాపూర్ మున్సిపాలిటీ నుంచి పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు జూబ్లీహిల్స్‌లోని భూపాల్‌రెడ్డి నివాసానికి వెళ్లి ఆయనను ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం భూపాల్‌రెడ్డి దంపతులతో కేక్ కట్ చేయించి తినిపించారు. ఈ సందర్భంగా భూపాల్‌రెడ్డి మాట్లాడుతూ తన రాజకీయ జీవితంలో ఎంతో మంది ప్రేమాభిమానాలను సొంతం చేసుకోవడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. కార్యక్రమంలో నాయకులు ఆదర్శ్‌రెడ్డి, కుమార్ గౌడ్, అంజయ్య, సోమిరెడ్డి, మల్లారెడ్డి, శ్రీశైలం, నర్సింహా, పరమేశ్, ఐలేశ్, ప్రమోద్‌గౌడ్, సత్యనారాయణ, బేకు యాదయ్య, అజీముద్దీన్, బూన్, భాస్కర్, నర్సింగ్‌రావు, కిరణ్‌గౌడ్, లింగయ్య, కుత్బొద్దీన్, మహేశ్ గౌడ్, కునాల్, సాయి, రాములు, గౌస్, వెంకట్‌రెడ్డి, సుధాకర్ పాల్గొన్నారు.

ఎన్‌హెచ్ 161 ఘనత బీఆర్ఎస్‌దే..

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు శ్రేయారెడ్డి

మాట్లాడుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు శ్రేయారెడ్డి

నారాయణఖేడ్, మే 1: సంగారెడ్డి, అకోలా 161 జాతీయ రహదారి మంజూరు చేయించిన ఘనత బీఆర్ఎస్‌దేనని, తాను మంజూరు చేయించానని కాంగ్రెస్ అభ్యర్థి సురేశ్‌శెట్కార్ పచ్చి అబద్ధాలు చెప్పడం సిగ్గు చేటని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మహారెడ్డి శ్రేయారెడ్డి అన్నారు. సురేశ్ శెట్కార్ ఎంపీగా ఉన్న 2013లో రాష్ట్ర రహదారిగా ఉన్న సంగారెడ్డి, అకోలా రహదారిని 161 జాతీయ రహదారిగా మారుస్తూ గెజిట్ మాత్రమే జారీ అయ్యిందన్నారు. తర్వాత కేసీఆర్ ప్రభుత్వం, మాజీ మంత్రి హరీశ్‌రావు కృషి, బీఆర్ఎస్ ఎమ్మెల్యేల చొరవ ఫలితంగా 2018లో ఈ రహదారిని జాతీయ రహదారిగా అభివృద్ధి చేసేందుకు రూ.950 కోట్లు మంజూరయ్యాయన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే జాతీయ రహదారి పనులను ప్రారంభించి పూర్తి చేసిన విషయాన్ని గమనించాలన్నారు. నారాయణఖేడ్‌లో సొంత ఇల్లు లేని మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డిపై భూకబ్జా ఆరోపణలు చేయడం సిగ్గు చేటన్నారు. వందల ఎకరాలు భూపాల్‌రెడ్డి కబ్జా చేసినట్లు ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు దమ్ముంటే విచారణ జరిపించాలి లేదా ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. ఆరు గ్యారెంటీల అమలు చేతకాక ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. తమ నాయకుడిపై నిందలు వేయడం కాదు ప్రజలకు సేవలం దించి మెప్పు పొందాలని హితవు పలికారు.

నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

జిల్లా ఎన్నికల అధికారి వల్లూరు క్రాంతి

సంగారెడ్డి కలెక్టరేట్, మే 1: ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వల్లూరు క్రాంతి హెచ్చరించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో నిర్వహించిన పోలింగ్ అధికారుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలన్నారు. ఈ నెల 7, 8 తేదీల్లో పోలింగ్ సిబ్బంది, అదనపు పోలింగ్ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. మొదటి రోజు శిక్షణలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అన్ని శాసనసభ నియోజకవర్గ కేంద్రాల్లో శిక్షణ ఉంటుందని తెలిపారు. హోమ్ ఓటింగ్ నిర్వహణ కోసం 132 మంది సిబ్బందిని నియమించగా, శిక్షణకు 128 మంది హాజరయ్యారన్నారు. వీరం దరూ సంబంధిత ఏఆర్వోలకు గురువారం రిపోర్ట్ చేయాలని స్పష్టం చేశారు. వయోవృద్ధులు, దివ్యాంగులు, నడువలేని స్థితిలో ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారి కోసం ఎన్నికల సంఘం హోమ్ ఓటింగ్ సౌకర్యం కల్పించిందన్నారు. ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌వి మోసపూరిత హామీలు

మాట్లాడుతున్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

బీఆర్‌టీయూ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

- కేసీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి
- పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, మే 1: కాంగ్రెస్ అమలు కానీ హామీలిచ్చి ప్రజలను మోసం చేసిందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ఆరోపించారు. బుధవారం పటాన్‌చెరు మండలం పాటి గ్రామ పరిధిలోని ఎస్‌వీఆర్ ఫంక్షన్‌హాలులో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలు, వివిధ గ్రామాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 8న సాయంత్రం 6గంటల నుంచి 9 గంటల వరకు పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని అంబేద్కర్ సర్కిల్‌లో గులాబీ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉంటుందని, ప్రజలు భారీ సంఖ్యలో హాజరవుతారన్నారు. పార్టీ శ్రేణులు రోడ్‌షోను విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. కాంగ్రెస్‌ను ప్రజలు నమ్మడం లేదని, బీఆర్ఎస్‌కు మళ్లి బ్రహ్మరథం పడుతారన్నారు. గడపగడపకూ వెళ్లి బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. ఉద్దెర మాటలు.. అమలు కానీ హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శ్రీశైలంయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు పాండు, సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం పోరాడుతాం

పటాన్‌చెరు, మే 1: మేడే సాక్షిగా కార్మికుల హక్కులకోసం పోరాడుతామని ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి అన్నారు. బుధవారం పటాన్‌చెరు పట్టణంలో బీఆర్‌టీయూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే సందర్భంగా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రభుత్వంలో కార్మిక రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేపట్టడంతో పాటు వేలాది పరిశ్రమలు స్థాపించి లక్షలాదిమందికి ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. కార్యక్రమంలో పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్‌యాదవ్, బీఆర్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి యాదగిరియాదవ్, జిల్లా అధ్యక్షుడు శివశంకర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్‌కుమార్, పార్టీ పట్టణ అధ్యక్షుడు అష్వల్, నర్రా భిక్షపతి, గూడెం మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రోడ్ షోను విజయవంతం చేయాలి

గుమ్మడిదల/బొల్లారం/హత్నూర, మే 1: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ మండల అధ్యక్షుడు మహ్మద్‌హుస్సేన్, బీఆర్ఎస్ మున్సిపల్ శాఖ అధ్యక్షుడు హనుమంత్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కోలన్ బాల్‌రెడ్డి, లేబర్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్మన్ ఉమ్మన్నగారి దేవేందర్‌రెడ్డి, ఎంపీపీ వావిలాల నర్సింహులు కోరారు. బీఆర్ఎస్ చేపట్టనున్న రోడ్‌షోను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం సాయంత్రం చేపట్టనున్న రోడ్‌షోలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డితో కలిసి పాల్గొంటారని తెలిపారు. ఈ రోడ్ షో గుమ్మడిదల, బొంతపల్లి, దోమడుగు, అన్నారం జాతీయ రహదారి 765డీ మీదుగా, హత్నూర మండలం దౌల్తాబాద్ తెలంగాణ తల్లి చౌరస్తా నుంచి కాసాల పోట్టిశ్రీరాములు విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు, అభిమాన సంఘాలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై రోడ్‌షోను విజయవంతం చేయాలని కోరారు.

మార్కులు తక్కువ వచ్చాయని అదృశ్యం

పృథ్వీనాయక్(ఫైల్)

కోహీర్, మే 1: పదో తరగతి ఫలితాల్లో జీపీఏ పాయింట్లు తక్కువ వచ్చాయని మనస్తాపం చెందిన ఓ విద్యార్థి అదృశ్యమయ్యాడు. జహీరాబాద్ రూరల్ పోలీసుల కథనం ప్రకారం.. అర్జున్‌నాయక్ తండాకు చెందిన జటోత్ పృథ్వీనాయక్ పెద్దాపూర్ గురుకుల పాఠశాలో పదో తరగతి వరకు చదివాడు. మంగళవారం వెలువడిన ఫలితాల్లో అతడికి 8.7 జీపీఏ వచ్చింది. తోటి స్నేహితులు, బంధువులకు 9.0 కంటే ఎక్కువ జీపీఏ సాధించారు. దీంతో మనస్తాపం చెందిన పృథ్వీనాయక్ సాయంత్రం బ్యాగు తీసుకొని ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లిపోయి తిరిగిరాలేదు. ఎంత వెతికినా ఆచూకీ లభించకపోవడంతో అతడి తండ్రి గణేశ్‌నాయక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. ఎవరికైనా ఆచూకీ తెలిస్తే జహీరాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో సమాచారమివ్వాలని కోరారు.

ఓపెన్ స్కూల్ పరీక్షల్లో నలుగురు డిబార్

సంగారెడ్డి కలెక్టరేట్, మే 1: జిల్లాలో కొనసాగుతున్న ఓపెన్ స్కూల్ వార్షిక పరీక్షల్లో బుధవారం నలుగురు అభ్యాసకులు డిబార్ అయ్యారు. ఉదయం జరిగిన ఇంటర్మీడియట్ అర్థ శాస్త్రం పరీక్షకు మొత్తం 3,025 మంది అభ్యాసకులకు గాను 2,728 మంది హాజరయ్యారు. 297 మంది గైర్హాజరయ్యారు. దీంతో 90 శాతం హాజరు నమోదైంది. మధ్యాహ్నం జరిగిన ఇంటర్మీడియట్ జీవ శాస్త్రం, హోమ్ సైన్స్ పరీక్షకు 431 మందికి గాను 401 మంది అభ్యాసకులు హాజరుకాగా 30 మంది డుమ్మా కొట్టారు. దీంతో 93 శాతం హాజరు నమోదైంది. పదో తరగతికి సంబంధించి హోమ్ సైన్స్ పరీక్షకు మొత్తం 81 మంది అభ్యాసకులకు 60 మంది హాజరయ్యారు. 21 మంది గైర్హాజరయ్యారు. దీంతో 74 శాతం హాజరు నమోదైంది. ఓపెన్ స్కూల్ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి పటాన్‌చెరు, ఆర్సీపురం, బీహెచ్ఈఎల్‌లోని పలు పరీక్షా కేంద్రాలను సందర్శించారు. పటాన్‌చెరు హైస్కూల్‌లో మాస్ కాపీయింగ్‌కు పాల్పడుతున్న నలుగురు అభ్యాసకులను డిబార్ చేశారు. డీఈవో వెంకటేశ్వర్లు బీహెచ్ఈఎల్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. జిల్లా స్థాయి ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎస్ఎస్‌సీ, ఇంటర్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

పాలిటెక్నిక్ దరఖాస్తు గడువు పెంపు

సంగారెడ్డి కలెక్టరేట్, మే 1: పాలిటెక్నిక్‌లో విద్యను అభ్యసించేందుకు ఆసక్తిగల విద్యార్థులు అర్హత పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 7 వరకు గడువు పొడిగించినట్లు స్థానిక ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈ నెల 24న అర్హత పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు. పరీక్షకు దరఖాస్తు రుసుము ఎస్సీ, ఎస్టీలు రూ.250, ఇతరులు రూ.500లు చెల్లించాలని సూచించారు.

ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

జిన్నారం, మే 1: గడ్డపోతారం పంచాయతీ పరిధిలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలు కలిసి బుధవారం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించాయి. ఈ సందర్భంగా పిల్లలతో ఆటలు ఆడించారు. పాటలు పాడించారు. పటాన్‌చెరు సీడీపీవో చంద్రకళ, సూపర్‌వైజర్ మీరాబాయి గ్రాడ్యుయేషన్ డేకు హాజరయ్యారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు మహేశ్వరి, ప్రేమలత, జ్యోతి, భాగ్యలక్ష్మి పాల్గొన్నారు.

హామీలు మరిచిన హస్తం.. ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ లక్ష్యం

ఎన్నికల ప్రచారంలో జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు



జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

ఝరాసంగం, మే 1: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచి ఈ ఎన్నికల్లో ఓట్లు పొందడానికి జిమ్మిక్కులు చేస్తున్నదని, బీఆర్ఎస్‌కు ప్రజా సంక్షేమమే లక్ష్యమని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఝరాసంగం మండల పరిధిలోని వనంపల్లి, భోజ్యానాయక్ తండా, సిద్ధాపూర్, చిలేపల్లి, కక్కరవాడ, చిలేపల్లి తండా, నర్సపూర్, కంబాలపల్లి, కప్పాడ్, కొల్లూర్ గ్రామా ల్లో బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌కు మద్దతుగా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎమ్మెల్యేగా తాను ఓడిపోతున్నానని చాలామంది ప్రచారం చేశారని, కానీ ప్రజల అండదండతో గతంలో కంటే అధిక మెజార్టీతో గెలుపొందిచూపించానన్నారు. అలాగే బీఆర్ఎస్ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ ఘన విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ బీబీ పాటిల్ ఎవరో తెలియదని, తెలిస్తే చెప్పండని ఎద్దేవా చేశారు. రై తులు, ప్రజల సంక్షేమం కోసం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని చెప్పా రు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలుపొందేలా ప్రచారం చేయాలన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపిద్దాం

కోహీర్, మే 1: బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు పిలుపునిచ్చారు. బుధవారం మొగుడంపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3వ తేదీన మొగుడంపల్లిలో రోడ్ షో నిర్వహిస్తున్నామని, ప్రజలను భారీ సంఖ్యలో తరలించాలన్నారు. సమావేశంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, షేక్ ఫరీద్ పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్ర జెండా

అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. కార్మికులు, కార్మిక సంఘ నాయకులు కార్మిక జెండాలు ఎగుర వేసి మేడే శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పలు పార్టీల ఆధ్వర్యంలో మేడే వేడుకలు నిర్వహించారు. కార్మిక హక్కులను ఐక్యంగా పోరాడి సాధించుకోవాలని, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. కార్మికుల సంక్షేమానికి కలిసికట్టుగా పోరాడాలన్నారు. ఈ సందర్భంగా పలు చోట్ల సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

- నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, మే 1:

జిన్నారం: కార్మిక జెండాను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు

ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

హుసేల్లి చెక్‌పోస్టును పరిశీలిస్తున్న ఎన్నికల అధికారులు

న్యాల్‌కల్, మే 1: ఎన్నికలు సమీపిస్తుండడంతో మరింత అప్రమత్తంగా ఉండి పొరుగు రాష్ట్రాల నుంచి తెలంగాణలోకి వచ్చే వాహనాలను పకడ్బందీగా తనిఖీ చేయాలని జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికల పరిశీలికుడు గోపల్ జీ తివారీ అన్నారు. బుధవారం మండలంలోని తెలంగాణ, కర్ణాటక రాష్ట్ర సరిహద్దులోని హుస్సేల్లి గ్రామ సమీపంలో ఏర్పాటు చేసిన అంతర్‌రాష్ట్ర చెక్‌పోస్టులను పరిశీలించారు. చెక్‌పోస్టుల వద్ద వాహనాల రాకపోకల నమోదు, స్వాధీనం చేసుకున్న నగదు, మద్యం తదితర రికార్డులను పరిశీలించారు. ఆనంతరం ఆయన మాట్లాతుడూ చెక్‌పోస్టుల వద్ద 24 గంటలపాటు నిఘు ఉంచి, మహారాష్ట్ర, కర్ణాటక నుంచి వచ్చే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. డబ్బు, మద్యం, ఇతర విలువైన వస్తువులు రాకుండా కట్టడి చేయాలన్నారు. ఆయన వెంట జహీరాబాద్ డీఎస్పీ రామ్మోహన్‌రెడ్డి, ఆర్డీవో రాజు, తహసీల్దార్ భూపాల్, జహీరాబాద్ రూరల్ సీఐ నయీమొద్దీన్, హద్నూర్ ఎస్ఐ రామానాయుడు ఉన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఝరాసంగం, మే 1: మండలంలోని పోలింగ్ కేంద్రాల్లో పూర్తి స్థాయి వసతులు కల్పించాలని ఎన్నికల పరిశీలకుడు గోపాల్ జీ తివారీ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కుప్పానగర్‌లోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఓటరు స్లిప్పులను పంచాలన్నారు. కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్డీవో రాజు, డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, సీఐ నయీమొద్దీన్, ఎస్ఐ రాజేందర్ రెడ్డి, తహసీల్దార్ సంజీవరావు, ఎంపీడీవో సుధాకర్, గిర్దావార్ రామారావు పాల్గొన్నారు.

పకడ్బందీగా విధులు నిర్వర్తించాలి

పటాన్‌చెరు, మే 1: పటాన్‌చెరు పట్టణంలో నిర్వహిస్తున్న ఎన్నికల సిబ్బంది పీవో, ఏపీవోల శిక్షణ కేంద్రాన్ని మెదక్ పార్లమెంట్ ఎన్నికల జనరల్ అబ్జర్వర్, ఐఏఎస్ సమీర్ మాధవ్ పరిశీలించారు. బుధవారం గుమ్మడిదలలో ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టీ చెక్‌పోస్టును పరిశీలించారు. అధికారులు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం పటాన్‌చెరు శ్రీచైతన్య హైస్కూల్‌లో జరుగుతున్న పీవో, ఏపీవో శిక్షణ తరగతులను పరిశీలించి శిక్షణ పొందుతున్న సిబ్బందితో మాట్లాడారు. పలు సూచనలు చేశారు. ముఖ్యంగా ప్రొసిడింగ్ ఆఫీసర్స్ హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి 13న ఎన్నికల్లో అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి దేవూజా, పటాన్‌చెరు, ఆర్సీపురం, జిన్నారం తహసీల్దార్లు, మాస్టర్ ట్రైనర్ అమరేందర్‌రెడ్డి, చంద్రారెడ్డి, యోగిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

అందోల్, మే 1: కాంగ్రెస్ జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేశ్‌శెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా కోరారు. బుధవారం డాకూర్‌లో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి ఓట్లు అభ్యర్థించాలన్నారు. కాంగ్రెస్ అధికారం చేపట్టిన 5 నెలల కాలంలో ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. బీజేపీ మతాన్ని రెచ్చగొట్టి యువతను తప్పుదారి పట్టిస్తూ రాజకీయం చేస్తున్నదని ఆరోపించారు. అంతుకుమందు పార్టీ సీనియర్ నాయకుడు, న్యాయవాది కృష్ణారెడ్డి వర్ధంతిలో పాల్గొన్న మంత్రి ఆయనకు నివాళులర్పించి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. కార్యక్రమంలో మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ రమేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇంటిపై ఐటీ రైడ్స్

ప్రధాని మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే సోదాలు

పోతిరెడ్డిపల్లిలో వైస్ చైర్మన్ లతావిజయేందర్‌రెడ్డి నివాసంలో జరుగుతున్న ఐటీ సోదాలు

సంగారెడ్డి మే 1(నమస్తే తెలంగాణ): ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రధాని మోదీ పర్యటన ముగిసిన మరుసటి రోజే ఐటీ దాడులు మొదలయ్యాయి. సంగారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ లతావిజయేందర్‌రెడ్డి నివాసంలో బుధవారం ఐటీ అధికారులు దాడులు చేశారు. హైదరాబాద్ నుంచి రెండు బృందాలుగా వచ్చిన ఐటీ అధికారులు వీరి నివాసం, ఆమె భర్త విజయేందర్‌రెడ్డికి చెందిన వ్యాపార కార్యాలయాల్లో రాత్రి వరకు సోదాలు నిర్వహించారు. బీఆర్ఎస్‌లో ఉన్న వీరు మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి గెలుపు కోసం చురుగ్గా పనిచేస్తున్నారు. ఇది మింగుడుపడని బీజేపీ అభ్యర్థి విజయేందర్ రెడ్డి వీరిపై ఐటీ అధికారులకు ఫిర్యాదు చేశారని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు.

ఓటమి భయంతోనే..!

మెదక్ లోక్‌సభ స్థానంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ